నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
16 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

మంగళవారం 3 సెప్టంబర్ 2023

# కాంగ్రెస్ వస్తే...
# కరెంట్ కష్టాలు నీళ్ల నష్టాలు..!



- ఇప్పుడు వచ్చే నాయకులు కరోనా లోఎక్కడ ఉన్నారు.
- రామాయంపేట మున్సిపాలిటీ 45 కోట్లు మంజూరు.
- రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఫలించిన కల.
- తెలంగాణ పోరాటంలో రాణి రుద్రమ పాత్ర పోషించిన పద్మదేవేందర్ రెడ్డి.

## : రాష్ట్ర వైద్య ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు





రామాయపేట మేజర్ న్యూస్ : తెలంగాణను పచ్చగా బంగారు తెలంగాణ మార్చి తెలంగాణ ప్రజలకు కష్టనష్టాలు లేకుండా కాపాడిన కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతాడని రాష్ట్ర వైద్య ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. ఆయన రామాయంపేట పట్టణంలో రెవెన్యూ డివిజన్ ఆర్ డి ఓ కార్యాలయాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ప్రారంభించి మున్సిపాలిటీ నూతన భవనానికి భూమి పూజ చేసిన సందర్భంగా ఏర్పాటైన సభలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా చేయడానికి కంకణం కట్టుకున్న కెసిఆర్ పరిపాలన నుంచి ఏ పార్టీ కూడా పనిచేయదని అన్నారు.

వివరాలు 2లో

# ప్రపంచ దేశాలే

## గాంధీ ఆశయాలను, ఆదర్శాలను పాటిస్తున్నాయి

- గాంధీ సిద్ధాంతాలతో నే తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు
- నిజాయితీగా పనిచేస్తే తప్పకుండ సక్సెస్సాధిస్తాం .జిల్లా కలెక్టర్ రాజర్షి షా



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; జాతి పిత మహత్మాగాంధీ ఆశయాలను, ఆదర్శాలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం మాహాత్మాగాంధీ 154 వ జయంతి సందర్భంగా కలెక్టరేట్ లోని గాంధీ చిత్రపటానికి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ లావణ్యరెడ్డి , అదనపుకల్లెక్టర్ లు రమేష్, వెంకటేశ్వర్లు తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాయితీగా పనిచేస్తే తప్పకుండ సక్సెస్ సాధిస్తామని అన్నారు.

వివరాలు 2లో

# ఆశా వర్కర్ల సమస్యలు వేంటనే పరిష్కారం చేయాలి

- ఎన్నికల కోడ్ వస్తె సమస్యలు నెరవేరవు
- తొమ్మిది ఏళ్లుగా చేయని ప్రభుత్వం ఇప్పుడు చేస్తుందా..?
- కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మీ సమస్యలు తీరుస్తా

## : కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి..



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లు న్యాయమైన కోర్కెలను తిర్చాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ప్రభుత్వం డిమాండ్ చేశారు. సదశివాపేట్ మండలం లో ఆశా వర్కర్లు చేస్తున్న దీక్ష శిబిరనికి వెళ్ళి మద్దతు పలికి వారితో ముచ్చటించారు. గ్రామాల్లో ప్రభుత్వం ఆరోగ్య పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లడం లో మొదటి ప్రాధాన్యత ఆశా వర్కర్లదేనన్నారు. డాక్టర్లు అందుబాటులో లేకున్నా ప్రజలకు సేవలు అందిస్తారని తెలిపారు. ఆశా వర్కర్లు కోరిన్నట్లు ఎలాంటి షరతులు లేకుండ 18000 వేల జీవితం ఇవ్వాలని సిఎం కేసీఆర్ కోరారు.ఆశా వర్కర్లు అంటేనే ప్రజల జీవితాలకు ఓ భరోసా ఒక ఆశా పేర్కొన్నారు.ఎలాంటి సమయలోనైనా అందుబాటులో ఉంది తమవిధులు నిరహిస్తారని తెలిపారు.కరోనా సమయంలో సైతం కుటుంబాలకు దూరంగా ఉంది సేవలు అందించారన్నారు. ఆశా వర్కర్లు కోరిన డిమాండ్స్ న్యాయా మైనవేనన్నారు.నియోజకవర్గానికి 170 మంది ఉన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 30 వేల మంది విధులు నిర్వహిస్తున్నారు. 1000 మంది కి ఒక ఆశా వర్కర్ ఉండాలి కానీ కొన్ని చోట్ల 2000వేలు ఉన్న ఒక్కరే చూస్తున్నారు. ఆశా వర్కర్లకు పని భారం పెరిగింది.ఆన్లైన్ వర్క్ కూడ పెరిగిందని తెలిపారు.ఆశా వర్కర్లకు టార్గెట్ ప్రకారంగా జీతం ఇస్తున్నట్లు తెలుస్తుందని.టార్గెట్ కాకపోతే జీతం కూడ తగిస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. అలాగే టార్గెట్ ఎక్కువ ఐతే మాత్రం వారికి నిర్ణయించిన దాని ప్రకారమే జీతం ఇస్తునాన ఇబ్బందులు పెడుతూండటం విచారకరమని అన్నారు. అలా కాకుండా టార్గెట్ దాటిన వారికి అలా లెక్క మాత్రం కట్టివారు.కానీ ప్రభుత్వం అలా చేయడం లేదు.ప్రభుత్వం ఆశా వర్కర్లతో అన్ని విధాలుగా సేవలు వ 8నియోగించు కొట్టున్నరు.కానీ తాగిన జీతం, ఫెసిలిటీస్ ఇవ్వడం లేదని ఆశా వర్కర్లు హెల్త్ డిపార్ట్మెంట్ అనేక సేవలు అందిస్తున్న ప్రభుత్వం పట్టించు కోవడం లేదనీ పేర్కొన్నారు. ఆశా వర్కర్లకు హెల్త్ కార్డ్స్ సౌకర్యం లేధు ఈఎస్ఐ, పీఎఫ్ అస్సలు కల్పించక పోవడం విచారకరమని తెలిపారు. ఆశా వర్కర్లు కోరిన్నట్లు వారికి ఎలాంటి షరతులు లేకుండా 18000వేల జీతం డిమాండ్ చేశారు.అలాగే ప్రభుత్వ భేనిఫిట్స్ అన్ని వారి కుటుంబాలకు అమలు చేయాలన్నారు.సిఎం కేసిఆర్ ఎన్నికల కోడ్ రాకముందే వీరి డిమాండ్స్ అమలు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ వస్తే...

## కరెంట్ కష్టాలు నీళ్ల నష్టాలు..!

### : రాష్ట్ర వైద్య ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు

*మొదటిపేజీ తరువాయి...*

ఇప్పటివరకు నిద్రమత్తులో ఉన్న జీవసత్వాలు లేని కాంగ్రెస్ పార్టీ ఏనాడు కూడా తెలంగాణ ప్రజలను మెప్పించలేదని ఎటువంటి పనులు చేయడానికి చేతకాలని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మూడు గంటల కరెంటుతో రైతుల ప్రాణాలతో చెలగాటమాడిందన్నారు. మళ్ళీ కాంగ్రెస్ పార్టీ వస్తే కరెంటు కష్టాలు నీల నష్టాలు జరుగుతాయని ఆయన తెలిపారు .కేసీఆర్ ప్రభుత్వం ప్రకటించిన అన్ని పథకాలు గాని ప్రజలకు సౌకర్యాలు కానీ కల్పించడం బిజెపి కాంగ్రెస్ పార్టీలకు సాధ్యం కాదన్నా రూ. కల్యాణ లక్ష్మితో పాటు ప్రభుత్వ దావకానాల్లో కాన్పులు చేయించడం ఒక్కొక్క కుటుంబానికి 60 వేల రూపాయలు ఆదా చేస్తున్నాడని అంతేకాకుండా కెసిఆర్ కిట్లు ఇచ్చి ఇంటికాడ దిగబెడుతున్నారన్నారు. ఇన్నాళ్లు కనిపియని కొందరు నాయకులు డబ్బులు సంచులతో ప్రజలను మభ్యపెట్టడానికి వస్తున్నారన్నారు .గత రెండుసార్లు గెలిచిన పద్మ దేవేందర్ రెడ్డి మెదక్ ను ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. ఇప్పుడు జరిగే ఎన్నికల పోరు డబ్బుకు ధర్మానికి అని అన్నారు మరియు పాండవులకు కౌరవులకు మధ్య పోటీ అన్నారు రామాయంపేట రెవెన్యూ డివిజన్ చేయడానికి సమయం పట్టిందన్నారు కానీ డివిజన్ చేసి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం జరిగిందన్నారు. రామాయంపేట మున్సిపాలిటీ సిసి రోడ్ల అభివృద్ధి కోసం 45 కోట్ల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు ఎమ్మెల్సీ ప్రజాకవి దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంగ్రెస్ రాక్షస పాలనలో తెలంగాణ ప్రజలు అన్ని రకాలుగా హింసించబడ్డారన్నారు ముఖ్యంగా కరెంటు నీళ్లు నియంబంకాలు లేకుండా ఇబ్బందులకు గురయ్యారు. అన్నారు హరీష్ రావు పద్మ దేవేందర్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో తమ జీవితాలను అంకితం చేశారన్నారు. ఆయన పాటలతో తెలంగాణ యాసతో సబికులను ఆనందింప చేశారు ఈ కార్యక్రమానికి మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ సాధించడమే కాకుండా రామాయంపేటకు డిగ్రీ కాలేజ్ నిధులు మంజూరు తాను నిజాంపేట రామయంపేట ప్రజలకు రుణపడి ఉంటాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్ష అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఇఫ్కో రాష్ట్ర డైరెక్టర్ దేవేందర్ రెడ్డి మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ వైస్ చైర్మన్ విజయలక్ష్మి యాదగిరి పట్టణ అధ్యక్షులు గజవాడ నాగరాజు పిఎసిఎస్ చైర్మన్ బాదే చంద్రం కల్వకుంట సొసైటీ చైర్మన్ అందే కొండల్ రెడ్డి ఎంపీపీ బిక్షపతి ఎంపీపీ సిద్ధిరాములు  రామాయంపేట మండల పార్టీ అధ్యక్షుడు బండారి మహేందర్ రెడ్డి నిజాంపేట మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి శంకరంపేట మండల పార్టీ అధ్యక్షులు రాజు రామాయపేట పట్టణ మాజీ అధ్యక్షుడు పుట్టి యాదగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ యాదగిరి మున్సిపల్ కౌన్సిలర్ దేమే యాదగిరి చంద్రపు  శోభ కొండల్ రెడ్డి కో ఆప్షన్ మున్సిపల్ మెంబర్ ఎస్కే అహ్మద్ పాతూరి ప్రభావతి మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు బానప్ప గారి నర్సారెడ్డి రామాయంపేట మున్సిపల్ కౌన్సిలర్స్ వివిధ గ్రామాల సర్పంచులు మల్లేశం సుభాష్ నాయక్ మైలారం శ్యామ్ దోమ చంద్రకళ ఇమ్మానియేల్ పంబాల జ్యోతి శ్రీనివాస్ ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు రామాయంపేట మున్సిపాలిటీ సిబ్బంది  వైద్య సిబ్బంద టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# స్థానికులకు 10 శాతం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు

- త్వరలోనే సీఎం కేసీఆర్ తో చర్చించి తీపి కబురు అందిస్తాం
- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- కొల్లూరులో మూడో విడత డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





రామచంద్రాపురం మేజర్ న్యూస్ : నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయాలన్న సమున్నత లక్ష్యంతో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకంలో భాగంగా పటాన్చెరు నియోజకవర్గంలో నిర్మించిన ఇళ్లలో స్థానికులకు 10 శాతం ఇల్లు కేటాయించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. త్వరలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ తో చర్చించి పటాన్చెరు ప్రజలకు తీపి కబురు అందిస్తామని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు కేసీఆర్ నగర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిహెచ్ఎంసి పరిధిలోని పటాన్చెరు, నాంపల్లి, గోషామహల్, కూకట్పల్లి, ఖైరతాబాద్, చార్మినార్ నియోజకవర్గాలకు చెందిన 6067 మంది డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు రాండమైజేషన్ పద్ధతి ద్వారా ఇళ్లను కేటాయించారు. ఈ కార్యక్రమానికి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్, సంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ మంజు శ్రీ జయపాల్ రెడ్డి, శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శరత్ కుమార్, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. రూపాయి ఖర్చు లేకుండా..పైసా అప్పు లేకుండా  70 లక్షల రూపాయల విలువైన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిరుపేదలకు అందించిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. పూర్తి పారదర్శకతతో ఆశ్రిత పక్షపాతం లేకుండా అర్హులైన లబ్ధిదారులకే వీటిని కేటాయించడం జరిగిందని తెలిపారు. పటాన్చెరువు నియోజకవర్గం అంటేనే మినీ ఇండియా అని, నిరుపేద ప్రజలు ఎక్కువమంది జీవనం కొనసాగిస్తున్నారని.. ఇందుకు అనుగుణంగా స్థానిక కోటాలో 10% ఇళ్లను కేటాయించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని,.త్వరలోనే సానుకూల నిర్ణయం రాబోతుందని తెలిపారు. ఇల్లు రాలేని లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, భవిష్యత్తులో ప్రతి ఒక్కరికి సొంతింటి కలను సాకారం చేస్తామని హామీ ఇచ్చారు. పట్టణ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందిస్తూ, గ్రామీణ ప్రాంతాలలో 75 గజాల స్థలాన్ని అందించడంతోపాటు సొంత స్థలం ఉన్నవారికి గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు నిర్మించుకునేందుకు మూడు లక్షల రూపాయలు అందిస్తున్నామని తెలిపారు. దేశంలోనే నిరుపేదల సంక్షేమానికి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్న సీఎం కేసీఆర్ ను ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### మహాత్మా గాంధీ ఆశయాలను, ఆదర్శాలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలి: జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి

## జాతిపిత మహాత్మా గాంధీ చూపిన శాంతి మార్గంలో నడవాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను, ఆదర్శాలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ  జయంతిని పురస్కరించుకుని జిల్లా ప్రజా పరిషత్ ఆవరణలో గల   మహాత్మా గాంధీ విగ్రహానికి జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి మాట్లాడుతూ గాంధీజీ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారని,వారి స్ఫూర్తితో ముందుకు వెళ్లాలన్నారు. జిల్లా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ యువత

మహాత్మా గాంధీ చూపిన శాంతియుత మార్గంలో నడవాలన్నారు. భారత దేశ స్వాతంత్రం కొరకు అహింస, శాంతియుత మార్గంలో పోరాడిన గాంధీజీ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో  జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, జడ్పీ సీఈవో ఎల్లయ్య, డిప్యూటీ సీఈఓ, ఇతర ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ దేశాలే

## గాంధీ ఆశయాలను, ఆదర్శాలను పాటిస్తున్నాయి



*మొదటిపేజీ తరువాయి...*

సత్యగ్రహమే అయుధంగా అహింస, శాంతి మార్గములో దేశానికి స్వాతంత్ర్య సముపార్జ చేసిన మహానీయుడు మహాత్మగాంధీ అని కొనియాడారు. అహింస మార్గంలో  ఎటువంటి పనినైనా సాధించవచ్చుని , వారు చూపిన మార్గములో పయణించి దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని అన్నారు . జాతి పిత  మహాత్మా గాంధీ చూపిన శాంతి సామరస్యం ద్వారా ఏ సమస్య అయినా పరిష్కరించుకోవచ్చుని, అన్నారు . ఫాదర్ఆఫ్ నేషన్, గాంధీజీ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారని వారి సేవలను కొనియాడారు. గాంధీ సిద్ధాంతాలతో నే  తెలంగాణ ప్రభుత్వ  సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు . పట్టణంలో స్వచ్ఛత పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. పట్టణాలలో,గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు విరివిగా నాటి పర్యావరానాన్ని పరిరక్షించాలన్నారు.  ఈ సందర్భంగా  జిల్లా ప్రజలకు మహాత్మాగాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో   డి ఆర్ ఓ పద్మశ్రీ , జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బీజేపీ పార్టీల నుండి భారీగా చేరికలు



సదాశివపేట మేజర్ న్యూస్: సదాశిపేట మండలంలోని రేజింతల్ గ్రామంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడిల సుధీర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ బిజెపి పార్టీలకు చెందిన పంచాయతీ వార్డు సభ్యులు మరియు 70 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలోకి కండువాలు కప్పి ఆహ్వానించిన సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ చింతా ప్రభాకర్ గారు అనంతరం వార్డు సభ్యులు మక్సుద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉండి స్థానిక ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాకు అందుబాటులో ఉండక అభివృద్ధి కార్యక్రమాలకు దూరంగా ఉంటూ మమ్మల్ని పట్టించుకునే నాధుడు లేకపోవడంతో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ గారు చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధి ద్యేయంగా పెట్టుకున్నా సంగారెడ్డి శాసనసభ అభ్యర్థి గౌరవ శ్రీ చింత ప్రభాకర్ అన్నగారికి గెలిపించుకొని మా గ్రామ అభివృద్ధికి తోడైతారనే ఉద్దేశంతో మేము బిఆర్ఎస్ పార్టీలో జాయిన్ అవడం జరిగిందన్నారు. చింత ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక అభివృద్ధికార్యక్రమాలు సంక్షేమ పథకాలు చేపడుతున్న రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వర్యులు గౌరవ శ్రీ కేసీఆర్ గారు చేపడుతున్న పనులకు ఆకర్షతులై ఈరోజు ఇతర పార్టీల నుండి అనేకమంది పార్టీలోకి చేరికలు జరుగుతున్నాయి అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో 24 గంటలు కరెంటు, రైతులకు రైతు బీమా, రైతు బంధు, పేదలకు డబుల్ బెడ్ రూములు ఇళ్ల స్థలాలు ఇలా ఎన్నో పథకాలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో నిత్యం ప్రజలలో ఉండే అభ్యర్థిగా నన్ను మీరందరూ దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నిర్మల రమేష్ ఉప సర్పంచ్ మధుకర్ రెడ్డి ఎంపీపీ తొంట యాదమ్మ కిష్టయ్య సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు నందికంది ఎంపిటిసి సునీత సుధాకర్ సర్పంచులు లక్ష్మారెడ్డి సంగమేశ్వర్ ఆత్మ కమిటీ డైరెక్టర్ నబి సాబ్ శేఖర్ మిట్టప్ప రమేష్ తదితరులు పాల్గొన్నరు.

# జిల్లా సేవాదళ్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా



చేగుంట మేజర్ న్యూస్ :- మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు జే. వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ,పదవికి రాజీనామా చేశారు. సోమవారం ఆయన చేగుంటలో విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని తెలియజేశారు. నిబద్ధత గల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా గత 30 సంవత్సరాలుగా కష్టపడి పార్టీ అభివృద్ధి కోసం పని చేశానన్నారు. పార్టీ అధికారంలో లేకున్నా కార్యకర్తలకు అండగా ఉంటూ ఇంతకాలం సేవలందించానన్నారు .జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషిచేసిన జిల్లా పార్టీ అధ్యక్షులు కంటరెడ్డి తిరుపతిరెడ్డికి పార్టీ అన్యాయం చేసిందని ఆరోపించారు. మెదక్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆయనను కాదని కొత్తగా వచ్చిన వ్యక్తులకు కట్టబెడుతున్నారని తెలిసి, తిరుపతిరెడ్డి పార్టీకి రాజీనామా చేయడం వల్లే తాను పార్టీకి దూరమవుతున్నానన్నారు. కష్టపడి పనిచేసే వారికి కాంగ్రెస్ పార్టీలో స్థానం లేదని గుర్తించామన్నారు. డబ్బు కట్టలకు కార్యకర్తల నమ్మకాన్ని అమ్ముకోవడం సిగ్గుచేటు అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం, కార్యకర్తల సంక్షేమం కోసం కష్టపడి పనిచేసే వారికి పార్టీలో భవిష్యత్తు ఉండదని తేటతెల్లమయిందని పేర్కొన్నారు. జిల్లాలో కార్యకర్తలకు వెన్నంటి ఉంటూ పార్టీ అభివృద్ధికి పనిచేసిన జిల్లా అధ్యక్షులు కంటారెడ్డి తిరుపతిరెడ్డి కె ప్రాధాన్యత ఇవ్వనప్పుడు సామాన్య కార్యకర్తలకు పార్టీలో స్థానం ఎక్కడ ఉంటుందో గ్రహించాల్సి వస్తుందన్నారు. డబ్బున్న వారికి శాసన సభ్యత్వ పోటీ టికెట్టు అమ్ముకోవడం కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తుకు విఘాతం కలగడం తద్యమన్నారు .మూడు దశాబ్దాలుగా పార్టీని నమ్ముకుని సేవలందించిన తను మనోవేదనతో జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్ష పదవికి, కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు .భవిష్యత్తు కార్యాచరణ విషయం త్వరలో తెలియజేస్తామన్నారు.

# మహాత్ముడిని ఆదర్శంగా తీసుకోవాలి : కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:మహాత్ముడిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని బి.ఆర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. మహాత్మాగాంధీ గారి జయంతి వేడుకలను సోమవారం బొల్లారం మున్సిపాలిటీలోనీ బీ.సీ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ గారి విగ్రహానికి కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి పూలమాలలు వేసి స్థానికులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గాంధీ చూపిన మార్గంలో యువత ప్రజలు నడిచి దేశాన్ని అభివృద్ధిలోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సంపత్ రెడ్డి , శ్రీధర్ రెడ్డి , మాజీ ఎం.పీ.టీ.సీ కృష్ణంరాజు, నాగరాజు , రాములు, దేవయ్య, నాని, నరేందర్ , వెంకటేష్ , రమేష్, రాజ్ శేఖర్ , సందీప్ , శైలేష్ , గని , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# అత్యాధునిక టెక్నాలజీతో ఎమ్మారై యంత్రం ప్రారంభోత్సవం

సంగారెడ్డి సూర్య మెజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణం పోతిరెడ్డి చౌరస్తాలోని ఫైన్ దయాగ్నస్టిక్స్ హాలో ఆదివారం నాడు అత్యాధునిక టెక్నాలజీతో ఎంఆర్ఐ స్కానింగ్ యంత్రము ప్రారంభించారు మన సంగారెడ్డి జిల్లా పట్టణ కేంద్రంలో మొట్టమొదటిసారిగా అత్యాధునిక పరిజ్ఞానంతో బ్రాండ్ న్యూ ఎం ఆర్ ఐ డిజిటల్ డిస్ట్రీమ్ ఆర్కిటెక్చర్ పరిజ్ఞానంతో కూడిన ఫైన్ దయాగ్నొస్టిక్ సెంటర్ ను ప్రారంభించిన ముఖ్య అతిథి డాక్టర్ ఉషా కిరణ్ డాక్టర్ చక్రపాణి గారు వారు మాట్లాడుతూ ఎమ్మారై స్కానింగ్ కోసం హైదరాబాద్ వెళ్లవలసిన అవసరం లేకుండానే అత్యంత ఆధునికరమైన టెక్నాలజీతో ఏర్పాటు చేయడం ఫైన్ దయాగ్నస్టిక్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు జిల్లా మాలమూరు ప్రాంతం నుండి వచ్చే రోగులకు సమయం వృధా కాకుండా అతికొద్ది సమయంలోనే ఈ సదవకాశాన్ని కల్పించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే విధంగా ఒకరినొకరు తెలియపరుస్తూ మన సంగారెడ్డి లోని ఇలాంటి సౌకర్యాన్ని వినియోగించుకోవలసిందిగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ కిషోర్, డాక్టర్ లక్ష్మి సింధూర, డాక్టర్ కృష్ణమూర్తి, ఫైన్ దయాగ్నొస్టిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం డివిజన్ శ్రీనివా నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న బాలవిహార్ పార్క్ లో ఉన్న గాంధీ విగ్రహానికి స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి నివర్లు అర్పించిన స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ వారితో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య,సర్కిల్ ప్రెసిడెంట్ పరమేష్ యాదవ్,సీఎం మల్లేష్,మహేందర్ రెడ్డి,గడ్డం కుమార్,ఎల్వర్తి మల్లేష్,ఆలూరి లక్ష్మీనారాయణ,చాంద్,రవి,అబ్దుల్ గఫార్,మంగలి మణయ్య,కిరణ్ గౌడ్,చాకలి నర్సింహా,సజ్జ యాదయ్య,బుల్లా అశోక్,రాగం యాదయ్య,బంటు నర్సింహా,బేగరి నర్సింహా,దాస్,అలీ బాబా,కుమ్మరి సత్యనారాయణ,నర్సింహా రెడ్డి,ప్రీతీ గౌడ్,అర్చన తదితరులు.

# మాజీ ఎమ్మెల్యే కె.సత్యనారాయణకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే,కార్మిక సంఘాల నాయకులు కె. సత్యనారాయణకి మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.మధుసూదన్ రెడ్డి ,భిక్షపతి, ,మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్,ఈర్ల రాజు,బి ఆర్ ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముడిని ఆదర్శంగా తీసుకోవాలి కాంగ్రెస్ నాయకులు బి.జైపాల్ రెడ్డి, కొత్వాల్ కృష్ణారెడ్డి

## మహాత్ముడికి ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



జిన్నారం మేజర్ న్యూస్:మహాత్ముడిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు,బి.జయపాల్ రెడ్డి, కొత్వాల్ కృష్ణారెడ్డి అన్నారు. మహాత్మాగాంధీ గారి జయంతి వేడుకలను సోమవారం బొల్లారం పాత మున్సిపాలిటీ ఆఫీస్ ఎదురుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ గారి విగ్రహానికి బి జయపాల్ రెడ్డి, కొత్వాల్ కృష్ణారెడ్డి పూలమాలలు వేసి స్థానికులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..గాంధీ చూపిన మార్గంలో యువత ప్రజలు నడిచి దేశాన్ని అభివృద్ధిలోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి..!

- పత్రిక విలువలను కాలరాస్తున్న రాజకీయ నాయకులు.
- ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో ఎందుకు తాత్సర్యం.
- జిల్లా మంత్రి స్పందించి న్యాయం చేయాలి.
- ఐజేయూ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి.





సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : దేశంలోమీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయడం, మీడియా కమిషన్ ఏర్పాటు చేయడం, అక్రెడిటెడ్ జర్నలిస్టులకు రైల్వే పాస్ లను పునరుద్ధరించడం, డిమాండ్లతో ఐ జె యూ పిలుపుమేరకు దేశ, రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు రావడంతో అందులో భాగంగా సంగారెడ్డి పట్టణం టీ యూ డబ్ల్యూ జె ఆధ్వర్యంలో గాంధీ జయంతి పురస్కరించుకొని స్థానిక జడ్పీ ఆవరణలో ఘనంగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ దేశంలో పాలకవర్గాలు జర్నలిస్టుల హక్కులను హరించి వేస్తున్నట్లు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పత్రికల హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. పాత్రికేయులపై దాడులు పెరిగిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన సాధారణ అందరికీ ఇంటి స్థలాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల డిమాండ్ల సాధనకై నిరసన వ్యక్తం చేస్తూ గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా తెలియజేశారు. । మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలని, అక్రెడిటెడ్ జర్నలిస్టులకు రైల్వే పాస్ లను పునరుద్ధరించాలని .. దేశంలోని పాలకవర్గాలు జర్నలిస్టుల హక్కులను – హరించి వేస్తున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పత్రికల హక్కులను కాలు రాస్తున్నాయన్నారు. పాత్రికేయులపై దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. మనదేశంలో పత్రికా స్వేచ్ఛ కాపాడాలని జర్నలిస్టుల డిమాండ్ల సాధన, జర్నలిస్టుల రక్షణ దినంగా జరుపుతున్నందున ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. పాత్రికేయుల రక్షణ కోసం, డిమాండ్ల సాధన కోసం ఇళ్ల స్థలాల కోసం వెనకాడేది లేదని స్పష్టం చేశారు . స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రెస్ కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, దాని ఆధారంగానే అనేక చట్టాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వాటి ఆధారంగానే జర్నలిస్టులకు హక్కులు లభించినట్లు వివరించారు. దేశవ్యాప్తంగా పాత్రికేయుల రక్షణ కోసం చట్టం ఏర్పాటు. ప్రత్యేక చట్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టీవీ ఛానల్ లో పనిచేసే వారికి ఎలాంటి చట్టాలు లేవని పార్టీ అందుకోసమే అన్నిటిని కలిపి చట్టాలు ఏర్పాటు చేయాలని కోరారు. మీడియా కౌన్సిల్, మీడియా దని కమిషన్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. రోజురోజుకీ పత్రికా స్వేచ్ఛ ప్రమాదంలోకి పడిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు పాత్రికేయుల రక్షణ కోసం చట్టాలు కట్టుదిట్టంగా అమలు చేయాలని కోరారు. జర్నలిస్టుల కోసం రక్షణ చట్టాలు పత్రికా స్వేచ్ఛ కాపాడడం కోసం అందరూ కలిసి పనిచేయాలని కోరారు.. జిల్లాలో అన్ని మండలాలకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన సంగారెడ్డిలో మాత్రం ఎందుకు తాత్సర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా మంత్రి హరీష్ రావు స్పందించి జర్నలిస్టులకు వెంటనే న్యాయం చేసి అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఎలక్షన్ కోడ్ రాకముందే స్థలాలు అందించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే నాయకులు కృష్ణ విష్ణు అజిత్ మతీన్ అన్వర్ దయానంద్ రాజు యాదగిరి శేఖర్ మల్లేశం జర్నలిస్టు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి శ్రేణుల ముందస్తు అరెస్టులు



రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట నిజాంపేట మండల లో బిఆర్ఎస్ పార్టీ ప్రారంభోత్సవాలకు విచ్చేస్తున్న మంత్రి హరీష్ రావు, పర్యటన నేపథ్యంలో సోమవారం మండల బిజెపి నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు శంకర్ గౌడ్ నిజాంపేట బిజెపి మండల అధ్యక్షులు చంద్రశేఖర్, సీనియర్ నాయకులు తీగల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎనిమిది ఏళ్ల పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. నిజాంపేట నూతన మండలం ఏర్పడి ఆరు సంవత్సరాలు కావస్తున్న ప్రభుత్వ భవనాలు లేక ప్రజలు ఇబ్బందులు గురవుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని. ప్రజల సమస్యలను పట్టించుకోకా పార్టీ కార్యాలయాలకు ప్రాధాన్యత ఇవ్వడంఇంతవరకు సమంజసంమన్నారు. ప్రజల సమస్యలపై మంత్రి హరీష్ రావుకు మెమోరాండం అందజేస్తామని ప్రకటించడంతో బిజెపి నాయకులను అరెస్ట్ చేయడం దారుణమని. ఈ అక్రమ అరెస్టులకు భయపడి లేదని రాష్ట్ర ప్రభుత్వానికి వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోబిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షులు రాజిరెడ్డి,ప్రధాన కార్యదర్శి నరేష్ మహంకాళి, బిజెపి సీనియర్ నాయకులు దయానంద రెడ్డి పోచమ్మల శ్రీనివాస్ వెల్మల రమేష్, చెర్వోరాల చంద్రశేఖర్, ఏబీవీపీ మండల కన్వీనర్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం..!

## –ఇండ్ల పట్టాలు ఇనాం భూముల పట్టాలు పంపిణీ చేసిన అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

రేగోడు సూర్య – మేజర్ న్యూస్ :అన్ని వర్గాల ప్రజల అభివృద్దే సీఎం కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యం అని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు .సోమవారం రేగోడు మండలం దోసపల్లి ,తాటిపల్లి ,టి లింగంపల్లి ,మర్పల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించి సిసి రోడ్డు పనులు ,వాటర్ ప్లాంట్ అభివృద్ధి పనులు,ఇండ్ల పట్టాలు ,ఇటీవల కురిసిన వర్షాలకు కూలిన ఇళ్లకు చెక్కులు ,బతుకమ్మ చీరలు దోసపల్లిలో





ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం తాటిపల్లిలో పంచాయతీ భవనం నిర్మాణ పనులు,సీసీ రోడ్డుపనులకు శంకుస్థాపన చేశారు.టి లింగంపల్లి లో ఇనాం భూముల పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.మర్పల్లి లో బతుకమ్మ చీరలు , ఇళ్ల పట్టాలుపంపిణీ చేసి సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు .ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బుచ్చయ్య ,ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్ ,సర్పంచులు విజయలక్ష్మి గుర్నాథ్ రెడ్డి,సుమంత వినోద్ కుమార్ ,సంగయ్య ,సిద్ధారెడ్డి, బాదన పల్లి నర్సింలు,అమరసింహారెడ్డి,కిషన్ రెడ్డి,చంద్రశేఖర్ యాదవ్,మాజీ పిఏసిఎస్ చైర్మన్ రాధా కిషన్, మానెప్ప ,రఘునాథ్ ,సుభాష్ ,బాలయ్య,వీరారెడ్డి ,తహసిల్దార్ కృష్ణ,ఎంపీడీవో సీతారావమ్మ,ఆర్ఐ ఫెరోజ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకే... నా జీవితం అంకితం

**అభివృద్ధి కోసమే... రాజకీయాల్లోకి**
**అవకాశం ఇవ్వండి... ఆశీర్వాదించండి..!**
**బీజేపీ రాష్ట్ర నాయకులు మునగాల మోహన్**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, ప్రజా సేవకే నా జీవితం అంకితం చేస్తానని, జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసమే రాజకీయాల్లోకి వచ్చానని, బీజేపీ పార్టీ అధిష్ఠానం అవకాశం కల్పించి, జహీరాబాద్ ప్రాంత ప్రజలు ఆశీర్వాదించాలని స్థానిక బీజేపీ రాష్ట్ర నాయకులు మునగాల మోహన్ అన్నారు. 1953 సంవత్సరంలో ఏర్పడిన జహీరాబాద్ నియోజకవర్గం నాటి నుండి నేటి వరకు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని భావిస్తూ తన జీవితం ప్రజా సేవకే అంకితం అంటూ... మానవ సేవ మాధవ సేవకునిగా ఆత్మ స్థైర్యంతో రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్లుదేవుళ్లు, ప్రజల వద్దకు పాలనతో అభివృద్ధి చేసుకుందాం... అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లుతామని పేర్కొన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటింటికి ప్రచారంతో ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ప్రధాని మోదీ ప్రభుత్వ పాలనపై విదేశాల చూపు చూస్తున్నారని, సంక్షేమ పథకాలు ప్రపంచంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయని, విదేశాల చూపు భారత దేశం వైపు చూస్తున్నాయని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలే పార్టీకి విజయం అందిస్తాయని తెలిపారు.

# నూతన రోడ్డు మార్గంతో పారిశ్రామికవాడలో తీరిన ప్రయాణ ఇక్కట్లు

- కొలన్ బాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసిన పరిశ్రమ యజమాన్యులు
- అభివృద్ధిలొ దూసుకెళ్తున్న బొల్లారం మున్సిపాల్

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం ఐడిఏ పారిశ్రామికవాడలో నూతనంగా వేసిన రోడ్డు మార్గం అందుబాటులోకి వచ్చిందని మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక నాయకులతో కలిసి ఐడిఏ బొల్లారం ఎస్బిఐ బ్యాంక్ నుంచి ప్రతాపరెడ్డి విగ్రహం వరకు వేసిన రోడ్డు మార్గాన్ని పరిశీలించారు. పారిశ్రామికవాడలోని ప్రజలు కార్మికులు రోడ్డు సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని నేటితో సమస్య పరిష్కారమైందన్నారు. నూతన మార్గంలో నేటి నుంచి రాకపోకలు ప్రారంభించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అబ్దుల్ బషీర్, బాలయ్య, శ్రీశైలం, చిరంజీవి కాలనీవాసులు పాల్గొన్నారు.



# స్వచ్ఛతే మనందరి లక్ష్యం

## మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజాబాల్ రెడ్డి




జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛతహి సేవ ముగింపు సభను సోమవారం ఆదర్శ పాఠశాలలో నిర్వహించారు. ఈ సమావేశానికి చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గత 15 రోజులుగా మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛత సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయా శాఖల అధికారులు ప్రతినిధులు స్థానికులను గుర్తించి ఘనంగా సన్మానించడమే కాకుండా ప్రశంసా పత్రాలను కూడా అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చైర్పర్సన్ రోజా బాల్రెడ్డి మాట్లాడుతూ... ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరు స్వచ్ఛత కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛతను పాటించి మున్సిపాలిటీని స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలన్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ స్వచ్ఛతకు కృషి చేస్తున్న సఫాయి కార్మికులను ప్రశంసించారు. అనంతరం మున్సిపల్ స్వచ్ఛ సేవ సంకల్ప ఫౌండేషన్ అధినేత, అంబాసిడర్ రోజీ నీ కమిషనర్ సంగారెడ్డి తో కలిసి చైర్మన్ ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. పలు వార్డులలో సేవా కార్యక్రమాలలో పాల్గొన్న కౌన్సిలర్లను కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంతి రెడ్డి అనిల్ కుమార్ రెడ్డి,ఆర్వో శ్రీధర్, మున్సిపల్ మేనేజర్ నిర్మలారెడ్డి ,స్థానిక కౌన్సిలర్లు టి.సాయికిరణ్ రెడ్డి,శ్రీకాంత్ యాదవ్, శైలజ, మేనేజర్ నిర్మల, శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆర్పీలు అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు స్థానిక మహిళలు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాత్మ గాంధీ జయంతి వేడుకలు



తూప్రాన్: మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని గాంధీ నగర్ కాలనీలో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి జాతిపిత మాత్మ గాంధీ జయంతి ఉత్సవాలు ఘనంగా నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర గౌడ్, మండలంలోని యావపూర్ సర్పంచ్ నరసింహారెడ్డి, వెంకటరత్నాపూర్ వెంకట్రాంరెడ్డి, ఇస్లాంపూర్ గుండ్రే పల్లి సర్పంచ్ అలాగే పలు గ్రామాల్లో సర్పంచులు మాత్మ గాంధీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ తో పాటు కార్యకర్తలు మండలంలోని వార్డు నెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి.



కంది సూర్య మేజర్ న్యూస్ : ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని ఎస్పీ రమణకుమార్ అన్నారు. సంగారెడ్డి నియోజకవర్గం కంది మండల కేంద్రంలోని జిల్లా జైలులో ఖైదీల సంక్షేమ దినోత్సవ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖైదీలు అహింసా మార్గాన్ని ఎన్నుకోవాలని సూచించారు. చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఎస్పీ వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జైలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఆదర్శ మల్కాపూర్ గ్రామంలో వినాయక నిమజ్జనం

## లడ్డు వేలంపాటలో ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ 36వేలకు మహా ప్రసాదాన్ని కైవసం



తూప్రాన్ :మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో శ్రీ వినాయక ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యువకుల కోలాటం, మహిళల నృత్యాలు, చిన్నారుల ఆటపాటలతో గణనాథుని నిమజ్జన ఊరేగింపు అట్టహాసంగా కొనసాగింది. కార్యక్రమానికి తూప్రాన్ ఎస్సై శివానందం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహించిన లడ్డు వేలంపాటలో ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ 36వేలకు మహా ప్రసాదాన్ని కైవసం చేసుకున్నాడు. అలాగే చిన్నారుల లడ్డును వేలంపాటలో మన్నె మహేష్ యాదవ్ 7200 లకు దక్కించుకున్నారు.

కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహాదేవి నవీన్, ఎంపీటీసీ పంజాల వెంకటమ్మ, ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, పాక్స్ డైరెక్టర్ గోపి,సంగం అధ్యక్షులు జింక శేఖర్, ఉపాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, కోశాధికారి చెన్నయ్య, కాస సత్యం, జిన్న వెంకటి, సభ్యులు పెంటారెడ్డి, వెంకట్ రెడ్డి,కొండల్ రెడ్డి, మన్నె శ్రీనివాస్, పాప సాయిలు, జిన్న రమేష్, కటికె బాబాజీ, అవుసుల చారి, జిన్న స్వామి, మన్నె రమేష్, కొంతం శివులు, జిన్న నరసింహులు, చింతల నరసింహులు, శకుంతల మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో ఘనంగా వినాయక నిమజ్జనాలు

## లడ్డు వేలం పాటలో చెలిమెల ఉమాకాంత్ 6,666 మహా ప్రసాదాన్ని కైవసం



తూప్రాన్ :మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని సూర్య యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ , ఆర్యవైశ్య సంఘం శ్రీ వినాయక గణనాథుని నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యువకుల కోలాటం, మహిళల నృత్యాలు, చిన్నారుల బ్యాండ్ మ్యూజిక్ డ్యాన్సులతోని 13 రోజులు పాటు నవరాత్రులు నిర్వహించి గణనాధిని నిమజ్జనానికి భారీగా ఏర్పాటు చేసుకొని ఆదివారం నిమజ్జనం నిర్వహించారు ఆటపాటలతో గణనాథుని నిమజ్జన ఊరేగింపు అట్టహాసంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో సూర్య యూత్ హెల్పర్ అసోసియేషన్ సభ్యులు మల్లేష్, బాబు, జానీ, సాయిరాం, ప్రశాంత్, అశోక్, మైపాల్ రెడ్డి,13వ వార్డు వాసులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## బొల్లారం మున్సిపాలిటీలో స్వచ్ఛతే మన అందరి లక్ష్యం సేవా కార్యక్రమంలో

## ర్యాలీలో పాల్గొని పరిశుభ్రత విశిష్టతను తెలియజేసిన వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛతహి సేవ ముగింపు సభను సోమవారం ఆదర్శ పాఠశాలలో నిర్వహించారు. వ్యాధులకు,అనారోగ్యాలకు కారణం మన పరిసరాలను అపరిశుభ్రంగా ఉంచడమే కారణమని అన్నారు కాంగ్రెస్ పార్టీ నేత బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి.జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మున్సిపల్ పరిధిలోని మోడల్ స్కూల్ లో ఏర్పాటుచేసిన స్వచ్ఛతే సేవా కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ప్రతిఒక్కరు ప్లాస్టిక్ వాడకానికి స్వస్తి పలకాలని ఆయన కోరారు. బొల్లారం మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న కార్యాలయ,సఫాయి సిబ్బంది,అంగన్వాడి సిబ్బందిని,22 వార్డుల కౌన్సిలర్లను, వార్డుకు 5 గురి చొప్పున మున్సిపాలిటీకి సహకరిస్తున్న స్థానికులను ఆయన ఘనంగా సన్మానించి స్వచ్ఛత ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ చైర్మన్ కొలన్ రోజా ,కమిషనర్ సంగారెడ్డి, ఆర్ ఓ శ్రీధర్,సిఐ నాయిముద్దీన్,ఆయా వార్డుల కౌన్సిలర్లు,మున్సిపల్ సిబ్బంది విద్యార్థిని,విద్యార్థులు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

# సంఘీభావం తెలిపిన మహిళా అధ్యక్షురాలు




అమీన్ పూర్ మేజర్ న్యూస్ ; టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ని నిరసిస్తూ బీరంగూడ మండే మార్కెట్ వద్ద చేపట్టిన నిరసన దీక్ష లో పాల్గొని సంఘీభావం తెలిపిన సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మన్నె రవీందర్, ట్రెజరర్ సుధాకర్, జనరల్ సెక్రటరీ రమేష్ యాదవ్, ఈశ్వర్ రెడ్డి, ఎల్లయ్య, భిక్షపతి, సతీష్, సురేష్, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



వినాయక చవితి పండగను పురస్కరించుకొని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో సోమవారం నాడు గణపతి నిమర్జనం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా శివాజీ యూత్ ఆధ్వర్యంలో వినాయకుడిని అందంగా పూలతో మామిడి తోరణాలతో అలంకరించిన ట్రాక్టర్లో ఉంచి గ్రామంలోని పురవీధుల గుండా స్వామివారిని ఊరేగింపు నిర్వహించగా యువకులు కేరింతలు మహిళల కోలాటం ఆటపాటలతో కొనసాగిస్తూ గ్రామ శివారులోని మామిడికుంటలో స్వామివారిని నిమజ్జనం చేశారు.

**కౌడిపల్లి సూర్య మేజర్ న్యూస్**

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి హరీష్ రావు



రామయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన వైద్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, ను స్థానిక ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి,నిజాంపేట మండల బిఆర్ఎస్ నాయకులు బాణా సంచాలు టపాకాయలు పేల్చి ఘన స్వాగతం పలికారు. మంత్రి హరీష్ రావు బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి దేశెట్టి సిద్ధ రాములు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు అమర సేనా రెడ్డి, సర్పంచులు అనూష, బాల్ నరసవ్వ, ప్రీతి, చంద్రవర్ధిని,గేమ్ సింగ్,అరుణ్ కుమార్,కవిత,ఎంపీటీసీలు లహరి రెడ్డి,బాల్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు బాపురెడ్డి అందే కొండల్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు నాగరాజు, కో ఆప్షన్ గౌస్,యూత్ అధ్యక్షులు రాజు, రంజిత్ గౌడ్, అబ్దుల్ అజీజ్,ఆకుల మహేష్, లక్ష్మణ్, లక్ష్మీ నర్సింలు, చంద్రయ్య, రెడ్డి శెట్టి రవీందర్,శేఖర్, రాములు గౌడ్, మల్లేశం, బజార్ తిరుమల గౌడ్, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి ఘన నివాళులర్పించిన బొల్లారం మున్సిపల్ పాలకవర్గం



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీలొ సోమవారం జాతి పీత మహాత్మా గాంధీ గారి జయంతి సందర్భంగా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో గల పాత మున్సిపల్ భవనం దగ్గర గల మహాత్మా గాంధీ గారి విగ్రహానికి బొల్లారం మున్సిపాల్ ఛైర్ పర్సన్ కొలాన్ రోజా బాల్ రెడ్డి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం రోజా బాల్ రెడ్డి మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ చూపిన మార్గంలో యువత ప్రజలు నడిచి దేశాన్ని అభివృద్ధిలోకి తీసుకెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ సంగా రెడ్డి, వైస్ ఛైర్మన్ అంతి రెడ్డి అనిల్ రెడ్డి , కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి,మన్నే సతీష్ ,రాధ , స్థానిక కౌన్సిలర్లు, కోఆప్షన్స్ సభ్యులు,మేనేజర్ నిర్మల రెడ్డి,ఆర్ ఓ శ్రీధర్ , శానిటేషన్ ఇన్స్పెక్టర్ వినోద్,వార్డ్ ఆఫీసుర్లు, అంగన్వాడీ టీచర్లు, మెప్మా, ఆర్ పి లు,మున్సిపాలిటీ సిబంది, ప్రజలు పాల్గొన్నారు.

# మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ

## ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి





మెదక్ మేజర్ న్యూస్ : మహాత్మా గాంధీ ఆశయాలను అనుసరిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి ప్రజాస్వామ్యబద్ధంగా అహింస పద్దతిలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నుండి మహిళలతో మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు అనంతరం రాందాస్ చౌరస్తాలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గాంధీ విగ్రహాన్ని ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అదనపు కలెక్టర్ తో కలిసి ,మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ విగ్రహం ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ. నాడు మహాత్మా గాంధీ అహింస మార్గంలో దేశాన్ని సాధిస్తే మన ముఖ్యమంత్రి అహింస పద్దతిలో కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు.మెదక్ జిల్లా కేంద్రంలోమహాత్మా గాంధీకి విగ్రహాన్ని ఆవిష్కరిండం నా అదృష్టంగా భావిస్తున్నాన్నారు.జాతి పీత మహాత్మా గాంధీ మహోన్నత వ్యక్తి ఆయన విగ్రహావిష్కరణలో తోడ్పడిన వారికి ధన్యవాదాలు తెలిపారు. సత్యమేవ జయతే అహింస మార్గంతో స్వాతంత్రాన్ని తీసుకురావాలనే ఉద్దేశంతో మహాత్మా గాంధీ లాంటి వాళ్ళు ప్రాణ త్యాగాలు చేశారని పేర్కొన్నారు. ఆనాడు అయన మనకు స్వాతంత్రాన్ని తెచ్చిపెట్టాడు కాబట్టి స్వేచ్ఛ వాయువులు పీల్చుతూ ఆనందంగా బ్రతుకుతున్నాం అని అన్నారు. గాంధీ ఆశయాలకు అనుసరిస్తూ అహింసా పద్ధతిలో ముందుకు వెళ్లలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ వైస్ చైర్మెన్ మల్లికార్జున్ గౌడ్, మెదక్ మార్కెట్ కమిటీ చైర్మెన్ బట్టి జగపతి,కౌన్సిలర్లు రాగి వనజ, జయరాజ్, నాయకులు రాగి అశోక్, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ ,పట్టణ అధ్యక్షులు మేడి శెట్టి శంకర్ , కొండ శ్రీనివాస్,శివ రామ కృష్ణ తో పాటు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎంపీ బీబీ పాటిల్



పెద్ద శంకరంపేట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని 161వ జాతీయ రహదారి ప కోలపల్లి శివారులో రోడ్డు ప్రమాదం జరగిన సంఘటన చోటుచేసుకుంది. ఆదివారం రాత్రి జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ ప్రమాద స్థలములో కారు ఆపి కానిస్టేబుల్ రవిని ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు.. నిజాంసాగర్ లో సమావేశాన్ని ముగించుకున్న అనంతరం ఎంపీ బీబీ పాటిల్ హైదరాబాద్ తిరుగు ప్రయాణం లో మార్గమధ్యంలో జాతీయ రహదారిపై జరిగిన ప్రమాద సంఘటన చూసి అక్కడికి వెళ్లి పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న రవి పరిస్థితిని పెద్దశంకరంపేట ఎస్ఐ, డిఎస్పీ, ఎస్పీలకు సమాచారం అందించారు. అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించి నాణ్యమైన వైద్యం అందించాలని ఆదేశించారు.

# ఘనంగా గాంధీజీ జయంతి



పెద్ద శంకరంపేట, మేజర్ న్యూస్ : గాంధీజీ జయంతి పురస్కరించుకొని మహాత్మా గాంధీ విగ్రహానికి ఎంపీపీ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘం బాధ్యులు కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్, సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, వైసీపీ లక్ష్మీ రమేష్ ఎంపీటీసీ వీనా సుభాష్ గౌడ్, స్వప్న రాజేశ్వర్, ఉప సర్పంచ్ దశరథ్, కందుకూరి రవీందర్, సురేష్ గౌడ్ పున్నయ్య, నారాయణ, రాములు రజనీకాంత్, బాయ్ కాడి రామన్న పేట ఈవో వెంకట రాములు, తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్, రాజేందర్ గౌడ్, జనార్ధన్ గంగారెడ్డి తదితరులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు.శ్రీ సరస్వతి శిశు మందిర్ లో మహాత్మా గాంధీ దివంగత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శా జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరప్ప, జైహింద్ రెడ్డి, సీతారామారావు, రవివర్మ సతీష్ గౌడ్, క్రిష్ణమూర్తి, సంతోష్ కుమార్, శైలేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ, టీఎస్ టిపిసి చైర్మన్‌ల ఆధ్వర్యంలో...

## ఘనంగా కో ఆప్షన్ పైసల్ జన్మదిన వేడుకలు



ఆందోల్ మేజర్ న్యూస్ : ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుడు ఎండి పైసల్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, తెలంగాణ రాష్ట్ర ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ బిక్షపతి లు ఫైజల్ కు శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బిక్షపతి వెంట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గంగ జోగినాథ్, ఆయన వెంట మైనార్టీ నాయకులు సోహెల్, యూనుస్ లు ఉన్నారు.

## మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అమీనుపూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి



అమీన్ పూర్ మేజర్ న్యూస్ ; అమీనుపూర్ మండల కార్యాలయం ఆవరణలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని మహాత్మాగాంధీ విగ్రహానికి అమీనుపూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జి. శశిధర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ మున్నా, అమీనుపూర్ పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మన్నె రవీందర్, మాజీ వార్డు సభ్యుడు సుధాకర్ యాదవ్, రమేష్ యాదవ్, మహిపాల్ రెడ్డి, లక్ష్మీకాంత రావు, చుక్కారెడ్డి, కృష్ణయాదవ్, అప్పారావు, ఈశ్వర్ రెడ్డి, భిక్షపతి, ఎల్లయ్య, సురేష్ నాయక్, సతీష్, ఫణి తదితరులు పాల్గొన్నారు.

# పరికి చెరువు ఎఫ్‌టిఎల్ భూమి అమ్మబడును

- చెరువు భూమి 80 గజాలకు 40 లక్షలు ?
- గతంలో రెవెన్యూ కూల్చిన చోట ఇళ్లు యథేచ్ఛగా నిర్మాణం
- గతంలో కూల్చి ప్రభుత్వ సూచిక బోర్డు పెట్టని వైనం
- భూదేవి హిల్స్ వైపు నుండి బాజాప్త ఎఫ్‌టిఎల్ పూడ్చివేత
- రోజుకింత ఎఫ్.టి.ఎల్ ఖతం పట్టిస్తున్న కబ్జాదారుడు
- అధికారులతో కబ్జాదారుడి దోస్తాని
- పరికి చెరువును ఆ దేవుడే రక్షించాలి









కూకట్ పల్లి మేజర్ న్యూస్ : రండి బాబు రండి పరికి చెరువు భూములను అగ్గువకు అమ్మేస్తున్నాం.. 80 గజాలు 40 లచ్చలే.. ప్రస్తుత మార్కెట్ రేట్ కంటే చాలా తక్కువ.. మీరు కొనుడే ఆలస్యం.. ఇంటి నెంబర్ తో పాటు కరెంట్ మీటర్, రూమ్ నిర్మాణం ఇలా అన్ని మా బాద్యతే.. ఈగ కూడా వాలదు.. చెరువు భూమే కానీ అది నా సొంతం.. నేను కబ్జా చేశానంటే.. తిరుగుండదు.. ఎవ్వడు రాడు, వస్తే ఖతమే.. ఆ కలెక్టర్ .. గిలెక్టర్ కుచ్ బీ నై జాన్తా.. నేను అడుగుపెడితే ఇక అది నా సొంతమటు కూకట్ పల్లిలో ఓ కబ్జా దారుడు గల్లా ఎగరేస్తున్నాడు. రెవెన్యూ అధికారుల సాక్షిగా ఇప్పటికే పదుల ఎకరాలను కొల్లగొట్టిన కేటుగాడు మళ్ళీ కబ్జాల దుకాణం తెరిచి ఎఫ్ టి ఎల్ భూములను అంగట్లో సారుకులాగా అమ్మేస్తున్నాడు. ఇలా రోజుకింత ఎఫ్ టి ఎల్ భూములను అంగట్లో పెట్టి విక్రయిస్తుండటంతో చెరువు ఉనికికి ప్రమాదం సంభవించనున్నది. ఆ దేవుడు దిగివస్తే కానీ పరికి చేరువును రక్షించడం సాధ్యం కాదని సర్వత్రా ఆందోళన చేస్తున్నారు..

**పరికి చెరువు భూములు అమ్మబడును :** కూకట్ పల్లి మండలం పరిధిలోని పరికి చెరువు భూములను ఒక కబ్జాదారుడు అంగట్లో సర్కుల నమ్మినట్టు ఏకంగా పరికిచెరువు ఎఫ్టీఎల్ భూములను 80 గజాలను 40 లక్షల చొప్పున అమ్ముతూ పబ్బం గడువుకు ంటున్నాడు. ఇదే కబ్జాదారుడు గతంలో తప్పుడు పత్రాలు సృూఎష్టించి పదుల సంఖ్యలో ఎకరా లను కొల్లగొట్టి అవినీతి సామ్రాజ్యం ఏర్పరచు కున్నాడు. ఇది చాలదన్నట్టు తాజాగా ఎఫ్ టి ఎల్ భూములపై కన్నేసి రాత్రికి రాత చెరువును పూడ్చి ప్లాట్లు చేసి విక్రయిస్తున్నాడు.



**బఫర్ దాటి శిఖం పై కన్నేసి :** కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని భూదేవి హిల్స్ లోని పరికి చెరువు కబ్జా తంతు బఫర్ జోన్ తో మొదలు పెట్టిన మట్టి డంపింగ్ ప్రస్తుతం ఎఫ్.టి.ఎల్ దాటి పరికి చెరువు శిఖం లోకి చేరింది. ఇక్కడ గతంలో కట్టిన అక్రమ కట్టడాలను ఇదే 2023 సంవత్సరం జనవరి నెల 7 వ తారికు వేకువ జామునే జె.సి.బిలతో మండల రెవెన్యూ అధికారులు నేలమట్టం చేయడం జరిగింది. ఈ కూల్చివేతలలో ఇల్లు నేలమట్టం అయినట్లు సూర్య దినపత్రిక జిల్లా ప్రధాన పేజీలో ప్రముఖంగా ప్రచురించడం జరిగింది. గతంలో పనిచేసిన ఎమ్మార్వో చెరువులను రక్షించే ఉద్దేశ్యంతో రాజకీయ నాయకుల ఒత్తిడి ఉన్నప్పటికి లెక్కచేయక పూర్తి స్థాయిలో డిమాలిషన్ చేయడం జరిగింది. అయితే తులసినగర్ నుండి భూదేవి హిల్స్ వెళ్ళే దారిలో 336 సర్వే నెంబర్ లో దాదావు 500 గజాలు కబ్జా చేయడానికి అక్కడ ఒక కబ్జా దారుడు ప్రయత్నిచడంతో సూర్య దినపత్రికలో కబ్జా పై వార్త ప్రచురించడంతో అప్పట్లో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో స్థానిక రెవెన్యూ అధికారులు అక్రమ కట్టడాలను కూల్చివేశారు. ఆ స్థలం తిరిగి కబ్జా దారుడు చేజిక్కించుకుని అందులో పర్మినెంట్ రూమ్ లకు స్కెచ్ వేశాడు.

**కూల్చిన చోట బోర్డ్ లు పెట్టరా? :** సర్వే నెంబర్ 336లో కబ్జా లపై కన్నెర్ర చేసి కూల్చిన చోట రెవెన్యూ అధికారులు ఇది ప్రభుత్వ స్థలమని సూచిక బోర్డులు పెట్టలేదు. కబ్జా స్థలాన్ని కపాడాలేదా అన్నట్లు ఫోజ్ ఇచ్చి చేతులు దులువుకున్న రెవెన్యూ అధికారులు ఆ తర్వాత చేతులెత్తేశారు. అప్పటికైతే కాపాడగలిగినారు, కానీ అక్కడ ఇది ప్రభుత్వ భూమి అనే బోర్డ్ మాత్రం పెట్టలేదు. పలితంగా మరింత రెచ్చిపోతున్న కబ్జా దారుడు ఇప్పుడు ఏకంగా

3 ఎకరాల చెరువు శిఖం కబ్జాకు స్కెచ్ వేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా రెవెన్యూశాఖ కబ్జా దారుడిపై ఉక్కుపాదం మోపకుంటే పరికి చెరువు మొత్తానికి మొత్తం ఖతమయ్యే పరిస్థితి నెలకొంది. ఇదే జరిగితే పరికి చెరువును ఆ దేవుడు దిగివచ్చినా ఇక రక్షిందం కష్టమేనంటున్నారు స్థానికులు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి పరికి చెరువు కబ్జా లపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి అక్రమార్కుల పై కఠిన చర్యలు తీసుకోవాలని సర్వత్రా డిమాండ్ చేస్తున్నారు.

# గాంధీ అడుగుజాడల్లో నడుద్దాం : కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అహింస అనే అయుధంతో సూర్యుడస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, భరతమాతకు దాస్యశృూఎంఖలాల నుంచి విముక్తి కలిగించిన మహోన్నతుడు మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడుద్దాం అని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన గొప్ప వ్యక్తుల్లో మహాత్మాగాంధీజీ ఒకరు అని అన్నారు. ఆయన మనకు అహింస, సత్యాగ్రహం అనే పదునైన ఆయుధాలను పరిచయం చేసి, వాటిని వాడటానికి కూడా ఎంతో ధైర్యం కావాలని నిరూపించారు. మహాత్మాగాంధీ ఆశయాలు, జీవన విధానం ప్రతి వ్యక్తికి ఆదర్శం అవ్వాలని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు చిన్నోళ్ల శ్రీనివాస్, శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, కైసర్, రాములుగౌడ్, కాయితి నరసింహులు, సిద్దయ్య, వెంకటేష్ గౌడ్, వాలి



నాగేశ్వరరావు, దుర్గేష్, కూర్మయ్య, బాలరాజు, సుల్తాన్, దేవేందర్, సాయిగౌడ్, సతీష్, నరసింహ, యూసఫ్, అక్బర్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, పుట్టం దేవి, వరలక్ష్మి, నిర్మాలమ్మ, బి.లక్ష్మీ, వల్లి రమణ, లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో ఏకాగ్ర చెస్ అకాడెమీ రెండు రోజుల చెస్ కోచింగ్ క్యాంపు ప్రారంభం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; చెస్ క్రీడతో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతుందని అర్జున అవార్డు గ్రహీత, కామన్ వెల్త్ గేమ్స్ స్వర్ణ విజేత గ్రాండ్ మాస్టర్ అభిజిత్ గుప్తా అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ లోని ఏకాగ్ర చెస్ అకాడెమీ లో రెండు రోజులు పాటు నిర్వహించనున్న కోచింగ్ క్యాంపు ని ఆయన యంగ్ చెస్ ఛాంపియన్స్ శ్లోక, వెంశికతో కలిసి ప్రారంభించారు. అకాడమీ చెస్ క్రీడాకారులతో కలిసి ఒకేసారి చెస్ ఆడారు. అకాడమీ గ్రాండ్ మాస్టర్ భరత్ కుమార్ రెడ్డి అభిజిత్ గుప్తా ని ఓడించారు, మరో ఇద్దరు క్రీడాకారులు తనీష్, సీబీ ఐనస్టీన్ డ్రా చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో అకాడమీ సీఈఓ సందీప్ కుమార్, సీతల్ తదితరులు పాల్గొన్నారు.

## నామాల కృష్ణకు ఘనంగా జన్మదిన వేడుకలు

### సీనియర్ సిటిజన్ గ్రూప్ ఆధ్వర్యంలో బర్త్ డే విషెస





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): అంబర్పేట సీనియర్ సిటిజన్ గ్రూప్ ఆధ్వర్యంలో వాకింగ్ గ్రూప్ మిత్రులైన నామాల కృూఎష్ణ పుట్టినరోజునీ పురస్కరించుకొని మిత్రులందరు శుభాకాంక్షలు తెలియజేశారు. తన పుట్టినరోజు సందర్భంగా తన స్వగృూఎహంలో కుటుంబ సభ్యుల మధ్య శాలువాకప్పి సన్మానం చేశారు. అనంతరం కృూఎష్ణ మిత్రులందరికీ అతిథి సత్కారాలన్నీ చేసి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమానికి నక్క రమేష్ , పద్మ పాండురంగం, హంశరం, గంగాధర్ , పోలీస్ సత్తయ్య , దేవేందర్ ,మనోహర్ మల్లేష్ గౌడ్ అంజయ్య గౌడ్ పాల్గొన్నారు.

## లౌకికవాద పరిరక్షణకు పౌరులంతా కృషి చేయాలి

### వి. ఎస్. బోస్, సీపీఐ. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): లౌకికవాద పరిరక్షణకు నేటి తరం పౌరులంతా కృూఎషి చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఎస్. బోస్ పిలువునిచ్చారు. మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా సీపీఐ ఉప్పల్ నియోజకవర్గం హెచ్ బీ కాలనీ లోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఎస్. బోస్ మాట్లాడుతూ... భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన మహనీయులలో గాంధీ ప్రముఖులని వారు అన్నారు. మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉంటున్న కార్మికులకు ఏ రకంగా అయితే ఉపాధి కల్పిస్తున్నారో, అదే విధంగా పట్టణ ప్రాంతాల్లో ఉంటున్న అసంఘటిత రంగ కార్మికులకు మహాత్మాగాంధీ పట్టణ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కల్పించాలని వారు పాలకులను డిమాండ్ చేశారు. సంపద సృూఎష్టి కర్తలు కార్మికులేనని, ఆ కార్మికుల ఉపాధి కల్పన బాధ్యత కూడా పాలకులదేనని వారు అన్నారు. మహాత్మాగాంధీ స్పూర్తితో దేశంలో ప్రజల మధ్య విద్వేషాలు లేని మతాలు, కులాలకు అతీతంగా శాంతిని నెలకొల్పాలని వారు ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి,ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్, సీపీఐ నియోజకవర్గ నేతలు ఎం. నర్సింహా, స్వామి దాస్, కుమార్, జాన్,రాములు, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ ప్రభుత్వం కళ్ళు తెరిపించావా..!

సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : గాంధీజీ ప్రభుత్వం కళ్ళు తెరిపించవా అంగన్వాడి ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని అంగన్వాడీ ఉద్యోగులపై వేధింపులు రాష్ట్ర ప్రభుత్వ ఆపాలని సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి అనంతరం జడ్పి దగ్గర ఉన్న గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూ



గాంధీజీ తెలంగాణ ప్రభుత్వం కళ్ళు తెరిపించవా అంగన్వాడీ సమ్మె పై ప్రభుత్వం స్పందించి, సమ్మెలో ఉన్న సంఘాలతో చర్చలు జరిపి సమస్యలు పరిస్కారం కోసం చూసి సమ్మె విరమణకు చర్యలు తీసుకోవాలని,.అంతే కానీ సమ్మెలో ఉన్న అంగన్వాడీలను భయభ్రాంతులకు గురిచేస్తూ, బెదిరింపులకు పాల్పడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై సకల జనుల సమ్మె చేసి అన్ని పనులు బందు పెట్టి తెలంగాణ సాధించుకున్నాం. అప్పుడు అంగన్వాడీ సెంటర్లు బందు పెడితే రాని ఇబ్బందులు ఇప్పుడు మా సమస్యలు పరిష్కరించాలని న్యాయంగా సమ్మె నోటీస్ ఇచ్చి సెంటర్ లు బందు పెడితే ఎందుకు ఇబ్బందులు అవుతుందో ప్రభుత్వం చెప్పాలని అన్నారు.అదే విదంగా ఈ రోజు అంగన్వాడీ ఉద్యోగులు రోడ్డు మీదకి రావడానికి కారణం ఈ ప్రభుత్వమేనని, విధానాలు మార్చుకోని. మా న్యాయమైన డిమాండ్స్ పరిష్కరం చేయాలని అన్నారు. అంగన్వాడి ఉద్యోగులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. కనీస వేతనం 26 వేలు చెల్లించాలి. సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలి.ప్రభుత్వం పెంచిన వయోపరిమితిని 60 సం, లకు కుదించాలి. రిటైర్డ్ మెంట్ బెనిఫిట్స్ టీచర్స్ కు 10 లక్షలు, ఆయాలకు 5 లక్షలు, మట్టి ఖర్చులకు 50 వేలు ఇవ్వాలి. మా వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలి. పీఫ్, ఈ ఎస్ఐ మరియు రూ,, 20 లక్షలు ప్రమాద భీమా సౌకర్యాలు కల్పించాలి. అర్హులైన ఆయాలను టీచర్స్ గా ప్రమోట్ చేయాలి.అంగన్వాడీ సెంటర్ ల తాళాలు పగలగొట్టడం ఆపాలి.మా సమస్యలు పరిష్కరం కొరకు ప్రభుత్వం ఆలోచన చేయాలి. లేకుంటే సమ్మెను మరింత ఉదృతం చేస్తామని దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శశికళ వీరమాణి వరలక్ష్మి శారదా రజిత విజయ లక్ష్మి సమీరా వేగం విజయ లక్ష్మి మంజుల సుజాత వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను నిజం చేసిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిది

## : మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు-ఎఎ లో మూడవ విడత 6067 డబుల్ బెడ్ రూం ఇళ్లను పంపిణీ చేసిన రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేదల సొంత ఇంటి కలను నిజం చేసిన ఘన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని పశుసంవర్ధక, మత్స్య, సినిమాటోగ్రఫీ శాఖల





మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరులో 6,067 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనల నుంచి పురుడు పోసుకుందే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ కార్యక్రమమని అన్నారు.ఒక్క కేసీఆర్ కి తప్ప ఇంకెవరికి దేశ రాజకీయ చరిత్రలో ఇటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిచ్చిన చరిత్ర లేదన్నారు.ఃఖీఖి ప్రభుత్వంలో అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నాయని పేర్కొన్నారు.పారదర్శకంగా డబుల్ బెడ్ రూం ఇండ్ల ఎంపిక ప్రక్రియ జరుగుతోందన్నారు.దేశంలో ఎక్కడైనా ఉచితంగా పేదలకు అన్ని సౌకర్యాలతో కూడిన ఇల్లు ఇస్తున్నారా అంటూ ప్రశ్నించారు. జి హెచ్ ఎం సి ద్వార 9600 కోట్లతో లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టడం జరిగిందన్నారు.అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి పేద వాళ్లకు ఇండ్లు కట్టి ఇస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు.తెలంగాణ ప్రభుత్వము రూపాయి ఖర్చు లేకుండా నూరు శాతం సబ్సిడీతో , లక్షల విలువ చేసే డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అన్ని వసతులతో నిర్మించి ఇల్లు లేని పేద ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. ప్రభుత్వం పేదల కల నెరవేరుస్తుందన్నారు. లబ్ధిదారులు ఇచ్చిన ఇండ్లలో ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని మంత్రి కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి, పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి,దానం నాగేందర్, జిల్లా కలెక్టర్ శరత్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్,ఇతర ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రామేశ్వరం బండ సర్పంచ్ అంతి రెడ్డి ధరణి ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమజ్జనం కార్యక్రమం

పటాన్ చెరు మేజర్ న్యూస్ ; పటాన్ చెరు మండల పరిధిలోని రామేశ్వరం బండ వీకర్ సెక్షన్ కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నిమజ్జన కార్యక్రమం సర్పంచ్ అంతి రెడ్డి గారి ధరణి అంతిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డబ్బు చప్పులతో డోలు వాయిద్యాలతో రామేశ్వరం బండ వీకర్ సెక్షన్ కాలనీ శోభాయమానంగా, డీజే పాటలతో యువతీ యువకుల ఆటపాటలతో అంగరంగ వైభవంగా వినాయకుని నిమజ్జనం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లడ్డు వేలం పాటలో 10,08000 రూపాయలకు లడ్డు కైవసం చేసుకున్న సర్పంచ్ ధరణి అంతిరెడ్డి . ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# జడ్పీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. జడ్పీ చైర్మన్ మంజుశ్రీ, కలెక్టర్ శరత్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు ప్రభాకర్, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సోమవారం సంగారెడ్డి పటణం లో జిల్లా పరిషత్ ప్రాంగణంలో గల మహాత్ముడి విగ్రహానికి మంజీరా స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కె విటల్, ముఖ్య సలహాదారు శ్రీనివాస రావు కులకర్ణి, ఉపాధ్యక్షులు బ్రహ్మం, నవాజ్, నవీన్, రామకృష్ణ, సత్యనారాయణ గౌడ్, మల్లయ్య, కృష్ణ గౌడ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం



సంగారెడ్డి సూర్య మెజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణం ప్రభుత్వ ఆసుపత్రిలోని పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది, ఇందులో భాగంగా ఈరోజు 9వ సోమవారం అన్నదాన కార్యక్రమం, ఈ కార్యక్రమము లొ పిఎంకె యువసేన సభ్యులు పాల్గొని హాస్పటల్ సిబ్బందికి, రోగులకు,బాటసారులకు అన్నదానం అందించారు. ఈ కార్యక్రమంలో సాయి భాష పిఎంకె సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ విగ్రహానికి నివాళులు



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు జాతిపిత మహాత్మా గాంధీ గారి జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మందుల నాగరాజు, కసినివాసు, బిజెపి సీనియర్ నాయకులు వెంకట నరసింహారెడ్డి ,దోమల విజయకుమార్, ఏబీవీపీ శ్రీకాంత్, సుధాకర్, బిక్షపతి, సూర్య నాయక్, చిన్న ,మాన్సింగ్ ,వెంకట చారి తదితరులు పాల్గొన్నారు